పోలీస్ సేవా పతకాలకు కానిస్టేబుళ్ల ఎంపిక

గీసుగొండ, డిసెంబర్ 1: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఏటా అందించే సేవా పతకాలకు గీసుగొండతోపాటు మచ్చాపురం గ్రామానికి చెందిన ముగ్గురు కానిస్టేబుళ్లు ఎంపికయ్యారు. మండలకేంద్రానికి చెందిన దోపతి మాధవరెడ్డి వరంగల్ టాస్క్‌ఫోర్స్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. అలాగే, మచ్చాపురం గ్రామానికి చెందిన అబ్బని సదానందం వరంగల్ హెడ్‌క్వార్టర్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నడు. బిల్లా జనార్దన్ ములుగు జిల్లాకేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ ముగ్గురు సేవా పతకాలకు ఎంపికయ్యారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

నర్సంపేట, జనవరి 1: నడుచుకుంటూ వెళ్తున్న ఒకరిని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన ఘటన పట్టణంలో నర్సంపేట-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. సర్వాపురానికి చెందిన కదిరె అనిల్ ప్రధాన రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్నాడు. మంచిర్యాల డిపోకు చెందిన ఆర్టీసీ లగ్జరీ బస్సు నర్సంపేట నుంచి మహబూబాబాద్‌కు వెళ్తూ అతడిని వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో అనిల్‌కు బలమైన గాయాలు కావడంతో వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై గూడ అరుణ్‌కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

నర్సంపేటలో చోరీ

నర్సంపేట, జనవరి 1: పట్టణంలోని ఓ ఇంట్లో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. స్నేహనగర్‌కు చెందిన ఎల్లబోయిన కొమ్మాలు మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి చర్చికి వెళ్లారు. అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తలుపులు పగలగొట్టి చొరబడి బీరువాలోని రూ.10 వేల నగదును అపహరించారు. కొమ్మాలు ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

స్కూల్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన

చెన్నారావుపేట, జనవరి 1: ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం మండలంలోని అమీనాబాద్‌లో ఎమ్మెల్యే మాధవరెడ్డి బుధవారం స్థల పరిశీలన చేశారు. అధికారులు, నియోజకవర్గ నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. స్థలాన్ని త్వరగా ఎంపిక చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

COURT NOTICE

IN THE COURT OF THE HON'BLE I ADDL. FAMILY COURT JUDGE, INTEGRATED FAMILY COURTS, CITY CIVIL COURT, AT HYDERABAD
F.C.O.P. No. 479 OF 2024
Between:
Smt. Bodige Mounika ...Petitioner
AND
Sri Chandra Prakash Kandagatla ...Respondent
To
Sri Chandra Prakash Kandagatla ...Respondent

Please take notice that Smt. Bodige Mounika filed the above F.C.O.P. to grant divorce by dissolving the marriage between the petitioner and you solemnized on **29-11-2013** and the matter is posted on **17-01-2025** for hearing.

If you have any objection regarding the petitioner claim as mentioned above, should appear before the Court on **17-01-2025** either in person or through your advocate, failing which the matter will be decided as per the law.

(BY ORDER OF THE COURT)
YADAVA RAJU PALLEBOINA, Advocate
Office: H.No. 1-8-702/51, Padma Colony, Nallakunta, Hyderabad-500 944,
Cell: 8886569876.

నర్సంపేట: బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఖానాపురం: కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

- కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ప్రజలు
- ప్రజాప్రతినిధులను కలిసిన పార్టీల నాయకులు, కార్యకర్తలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నర్సంపేట/నెక్కొండ/నల్లబెల్లి, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలు బుధవారం జిల్లావ్యాప్తంగా ఆనందోత్సహాల మధ్య ఘనంగా జరిగాయి. ప్రజలు, యువకులు, విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి సందడి చేశారు. కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ మహిళలు తమ ఇండ్ల ఎదుట ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు. నర్సంపేట మండలంలోని గురిజాలలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటి నీళ్లు పోశారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని నర్సంపేట, నెక్కొండ, నల్లబెల్లి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకుల సమక్షంలో పెద్ది న్యూ ఇయర్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నర్సంపేట మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మండల నాయకులు కారింగుల సురేశ్, తోట సాంబ య్య, మాతంగి రాజు, ఖలీల్, దొణికెన సారంగపాణి పాల్గొన్నారు. అలాగే, నల్లబెల్లి మండలకేంద్రంలోని పెద్ది నివాసంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ గుగులోత్ రామస్వామీనాయక్ పెద్దికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, గందె శ్రీనివాస్‌గుప్తా, కొత్తపల్లి కోటిలింగాచారి, నన్నెసాహెబ్, హింగ్లీ శివాజీ, మామిండ్ల మోహన్‌రెడ్డి, అఖిల్ పాల్గొన్నారు.

కాశీబుగ్గ: లలితాయాదవ్‌కు కేక్ తినిపిస్తున్న మహిళ

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

ఖానాపురం/రాయపర్తి/పర్వతగిరి: బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ స్వప్న, సొసైటీ వైస్ చైర్మన్ వేణుకృష్ణ, వేజళ్ల కిషన్‌రావు, సొసైటీ డైరెక్టర్లు సునీత, ఆబోత్ అశోక్, సదర్‌లాల్, బాలు, మచ్చిక అశోక్, అజహర్, మౌలానా, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు. వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లిలో శ్రీఐక్యతా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షురాలు ఎల్లావుల లలితాకుమార్ యాదవ్ పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జి.కవిత, పి.సుగుణ, ఆర్.సుజాత, పి.లక్ష్మి, సీహెచ్. సునంద, ఎల్.శోభ, ఎ.రమ, ఎల్.రమ, ప్రమీల పాల్గొన్నారు. పర్వతగిరి మండలం గోపనపెల్లిలోని ఐపీసీ మేనోర ప్రార్థనా మందిరంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళలకు తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు జన్ను నర్సయ్య, పాస్టర్లు ప్రభాకర్, హైమావతి, సంఘం పెద్దలు జన్ను జకార్య, సరిత, లుధియా, గుండె సంతోష్, రేణుక చీరెలు పంపిణీ చేశారు.

నర్సంపేట: పట్టణంలో ఓ ఇంటి ముందు వేసిన ముగ్గు

చింతల్‌లో యువకుడిపై దాడి

వరంగల్‌చౌరస్తా, జనవరి 1: మద్యం మత్తులో ఉన్న అన్నదమ్ములు ఓ యువకుడిపై దాడి చేసిన ఘటన 36వ డివిజన్ చింతల్‌లో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. జ్యోతిబసునగర్‌లో నివాసముంటున్న లింగాదారి నానాజీపై బుధవారం రాత్రి అదే ప్రాంతానికి చెందిన బండారి రాజ్‌కుమార్(డుంబు), బండారి సాయికుమార్(సోకులు) దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అయితే, మూడు రోజుల క్రితం గొడవ జరగగా, బాధితుడు మిల్స్‌కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీన్ని మనసులో పెట్టుకున్న రాజ్‌కుమార్, సాయికుమార్ నానాజీపై విచక్షణా రహితంగా దాడి చేయడంతో అపస్మారకస్థితికి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు వెంటనే అంబులెన్స్‌లో అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలి

కలెక్టర్ సత్యశారద

నర్సంపేట: మహేశ్వరంలో అధికారులు, సిబ్బందికి సూచలను చేస్తున్న కలెక్టర్ సత్యశారద

నర్సంపేట/సంగెం/చెన్నారావుపేట, జనవరి 1: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆమె నర్సంపేట మండలంలోని మహేశ్వరంలో సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. యాప్‌లో వివరాలు పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా 79 శాతం సర్వే పూర్తయిందన్నారు. సర్వేను సమర్థవంతంగా నిర్వహిస్తూ త్వరగా వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు, తహసీల్దార్ రాజేశ్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, కలెక్టర్ సంగెం మండలంలోని పల్లార్‌గూడలో సర్వేను పరిశీలించారు. యాప్ వినియోగించే విధానాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రవీందర్, కార్యదర్శి అజయ్, ఐకేపీ సీసీ బొజ్జ సురేశ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమారస్వామి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు. అంతేకాకుండా కలెక్టర్ సత్యశారద చెన్నారావుపేట మండలకేంద్రంతోపాటు ఉప్పరపల్లి కోనాపురం, జీడిగడ్డతండాలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీవాణి, తహసీల్దార్ ఫణికుమార్, ఆర్ఐ రషీద్, కార్యదర్శులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు.

కేటీఆర్‌ను కలిసిన లలితాయాదవ్

కేటీఆర్‌తో మాట్లాడుతున్న లలిత

కాశీబుగ్గ, జనవరి 1: బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను హైదరాబాద్‌లో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షురాలు ఎల్లావుల లలితాయాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్‌ను బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆమెకు మాజీ మంత్రి కేటీఆర్ సూచించారు.

సీసీ కెమెరాల ఏర్పాటు హర్షణీయం: సీఐ

కరీమాబాద్, జనవరి 1: హనుమాన్ ఆలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు హర్షణీయమని మిల్స్‌కాలనీ సీఐ వెంకటరత్నం అన్నారు. శంభునిపేటలోని హనుమాన్ ఆలయంలో హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం ఆయన ప్రారంభించారు. సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంటుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పోశాల పద్మ, హనుమాన్ సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పది మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

గిర్మాజీపేట, జనవరి 1: కొత్త సంవత్సరం సందర్భంగా మంగళవారం రాత్రి వరంగల్‌చౌరస్తా, హెడ్ పోస్టాఫీస్, పోచమ్మమైదాన్, కాశీబుగ్గ జంక్షన్, బస్‌స్టాండ్ వద్ద ఇంతెజార్‌గంజ్ సీఐ షుకూర్ ఆధ్వర్యంలో సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా 52 బైక్‌లు, రెండుకార్లను ఆపి వారికి పరీక్షలు చేశారు. ఇందులో పది మంది డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడగా, వారిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. బుధవారం వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వాహనాలను అప్పగించినట్లు చెప్పారు.

అధ్యాపకుడికి రూ. 35 వేల ఆర్థిక సాయం

నర్సంపేట, జనవరి 1: గాయపడిన అధ్యాపకుడికి కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన పలువురు అధ్యాపకులు రూ. 35 వేల ఆర్థిక సాయం అందజేశారు. పట్టణానికి చెందిన ఎండీ జావీద్ ఓ ప్రైవేటు విద్యా సంస్థలో అధ్యాపకుడిగా పని చేస్తున్నాడు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి దవాఖానలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. కేయూ కామర్స్ విభాగానికి చెందిన అధ్యాపకులు బుధవారం జావీద్‌ను పరామర్శించి రూ. 35 వేల నగదు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ మాదాసి కనుకయ్య, డాక్టర్ సంజీవ్, డాక్టర్ సురేశ్, ఉపాధ్యాయులు రఘుపతి, నాగరాజు, సుమన్, అశోక్, సహదేవ్ పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరంపై దాడి

ఖానాపురం, జనవరి 1: కోడిపందేల స్థావరంపై మంగళవారం రాత్రి పోలీసులు దాడి చేశారు. ఎస్సై రఘుపతి కథనం ప్రకారం.. మండలకేంద్రం శివారులో కోడిపందేలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే ఎస్సై సిబ్బందితో కలిసి స్థావరంపై దాడులు నిర్వహించారు. ఏడు కోడిపుంజులు, 10 సెల్‌ఫోన్లు, మూడు కార్లు, మూడు బైక్‌లతోపాటు రూ. 58,900 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. అదేవిధంగా కోడిపందాలు ఆడుతున్న ప్రసాద్, శివరాం, యాకూబ్‌పాషా, సుమన్, కుమార్, సాంబశివరావు, నాగరాజు, సమ్మయ్య, అశోక్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

చెన్నారావుపేట, జనవరి 1: రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడ్డాడు. నెక్కొండ మండలానికి చెందిన జరుపుల జక్కయ్య తన బైక్‌పై నర్సంపేటకు వెళ్తున్నాడు. ఖాదర్‌పేట శివారులో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొన్నాడు. దీంతో జక్కయ్య రెండు కాళ్లు విరిగిపోయాయి. స్థానికులు అతడిని అంబులెన్స్‌లో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

దాడి చేసిన ఒకరిపై కేసు నమోదు

నర్సంపేట, జనవరి 1: ఆస్పత్రి సిబ్బందిని గాయపర్చిన ఒకరిపై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సింగారపు ప్రదీప్ కొంతకాలంగా సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి పట్టణానికి చెందిన గట్టు అరుణ్ అతడిపై దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు అరుణ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

40వ డివిజన్‌లో చెత్తబుట్టల పంపిణీ

కరీమాబాద్, జనవరి 1: వరంగల్ మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చెత్త బుట్టలను 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి బుధవారం ప్రజలకు పంపిణీ చేశారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలని ఆయన కోరారు. చెత్తను రోడ్లు, డ్రైనేజీల్లో వేయొద్దన్నారు. వరంగల్‌ను చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బల్దియా సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

భగత్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

దేవేందర్

ఖానాపురం, జనవరి 1: మండలంలోని ధర్మారావుపేటలో భగత్ యువజన సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అటికె దేవేందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా కొనకటి రమేశ్, ప్రధాన కార్యదర్శిగా కోడిమాల యాకస్వామి, కన్వీనర్‌గా కోరె సుధాకర్, సహాయ కార్యదర్శిగా ప్రభాకర్, సభ్యులుగా సురేశ్, కరుణాకర్‌రావు, కొనకటి రాజు, పి.కరుణాకర్, అశోక్, రమేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కత్తాల వెంకటేశ్వర్‌రావు, దేవేందర్‌రావు, లింగయ్య పాల్గొన్నారు.

రోడ్లు, డ్రైనేజీల పరిశీలన

డ్రైనేజీని పరిశీలిస్తున్న అధికారులు

గిర్మాజీపేట, జనవరి 1: వరంగల్ 25వ డివిజన్ పరిధి 14వ వార్డులోని 8వ బ్లాక్‌లో బుధవారం మున్సిపల్ అధికారులు రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లు, డ్రైనేజీల్లో చెత్త నిల్వ లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీహరి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ అశోక్, స్థానికులు బాషు, ఖాజామొహినోద్దీన్, గౌస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

నర్సంపేట, జనవరి 1: ముగ్ధంపురంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎగ్గడి రాజ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని బుధవారం పలువురు నాయకులు, గ్రామ పెద్దలు పరామర్శించారు. ఈ సందర్భంగా క్వింటాల్ బియ్యం అందజేశారు. పరామర్శించిన వరంగంటి కుమారస్వామి, చీకటి ఓదెలు, ఇస్లావత్ చరణ్, డాక్టర్ వెల్దండి మధు, కంచరకుంట్ల రవీందర్‌రెడ్డి, అల్లి అశోక్, పల్లకొండ రమేశ్, కోట రమ, కోల భాస్కర్, ఎండీ అమీర్, కట్టయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేస్తున్న నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్క్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

CHANGE OF NAME

★I, the undersigned **VEMULA YUGENDHAR** (New name) previously called **VEMULA YUGENDER** (Old name), S/o **VEMULA SOMALINGAM** R/o. H.No: 16-3-365, Flat no. 110, KVN Residency, Shanthinagar, Warangal-506002, TG, India and solemnly declare.
NTW-17435

CHANGE OF NAME

★I, **BATCHU SHRAVANI, R/o. 13-2-213, Phatak** Mohila, Mattewada, Warangal-506 002, TS. Changed My Name to SREERANGAM SHRAVANI, W/o. Sreerangam Krishna for all future purposes.
NT-337360

CHANGE OF NAME

★ Date Of Birth లో పేరు తప్పుగా పడింది **VALLEPU ARUNTEJ** కాని ఇప్పుడు **VALLEPU MRUTHYUNJAI** అని పెట్టుకుంటూన్నాము బాబుకి 7 సం॥ ఆధర్ కార్డు లేదు.
NTW-000

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All

WANTED

★నవ్యశ్రీ మహిళా వెల్ఫేర్ సొసైటీ వరంగల్ CBOలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన అకౌంటెంట్స్ కావలెను. NGO'sలో CBOలలో అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Qly: Commerce & Tally Accounting Package. సంప్ర: 9059149058, 9959209627.
NTW-00

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337305

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అర్ధరాత్రి ఓ కాలనీలో తిరుగుతున్న అనుమానితులు

నూతన కాలనీలే టార్గెట్

- దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు
- నగర శివారుల్లోని కొత్త కాలనీల్లో చోరీలు
- అర్ధరాత్రి వేళల్లో తిరుగుతున్న అనుమానితులు
- ఇటీవల రెండు ఇండ్లల్లో చొరబడిన దొంగలు

కరీమాబాద్, జనవరి 1: వరంగల్‌లోని శివారు ప్రాంతాల్లో వరుసగా జరుగుతున్న దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. నగర శివారుల్లో వెలిసిన నూతన కాలనీల్లో తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. ఇటీవల వరంగల్ మహానగరపాలక సంస్థలో విలీనమైన గ్రామాల్లో పలువురు రియల్టర్లు వెంచర్లు చేశారు. దీంతో ప్రశాంతంగా ఉంటుందని ఆయా వెంచర్లలో పలువురు ఉద్యోగులు, వ్యాపారులు ఇండ్లు నిర్మించుకున్నారు. రంగశాయిపేట నుంచి నాయుడు పంపు వైపుగా, రంగశాయిపేట నుంచి గవిచర్ల వైపుగా వెళ్లే దారిలో ఇప్పుడిప్పుడే వెంచర్లలో కొన్ని నిర్మాణాలు జరగడంతో ఇండ్ల మధ్య చాలా దూరం ఉంది. ఇలా నూతనంగా వెలుస్తున్న అనేక కాలనీలు మామునూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోనే ఉన్నాయి. నిత్యం రవాణాకు అనుకూలంగా ఉండడం, జనసంచారం తక్కువగా ఉండడంతో ఇటీవల ఈ కాలనీల్లో పలు దొంగతనాలు జరిగాయి. రంగశాయిపేట నుంచి గవిచర్ల వైపుగా వెళ్లే దారిలో ఇటీవలే శేషాద్రిహిల్స్‌లో పలువురు ఇండ్లు నిర్మించుకునారు. రెండు రోజుల క్రితం శేషాద్రిహిల్స్‌లోని రెండు ఇండ్లలో భారీ దొంగతనం జరిగినట్లు తెలిసింది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. సమీపంలోని ఇండ్లలో ఉన్న కాలనీల సీసీ కెమెరాలను పరిశీలించారు. అయితే, కొందరు అనుమానితులు అర్ధరాత్రి సమయంతో ఇండ్ల వద్ద తిరుగుతుండడం రికార్డయింది. వారంతా ఇతర రాష్ట్రాల వారిగా పోలీసులు, స్థానికులు గుర్తించారు. వారిని పట్టుకునే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. అనుమానితులతో ఎలాంటి ప్రమాదం పొంచి ఉందోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కాలనీల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని కాలనీవాసులు పోలీసులను కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ మృతి

సాంబయ్య(ఫైల్)

కాశీబుగ్గ, జనవరి 1: వరంగల్ 14వ డివిజన్ సుందరయ్యనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. సుందరయ్యనగర్‌కు చెందిన లాసాని సాంబయ్య(45) మంగళవారం రాత్రి ఆటోలో హనస్‌పర్తి వైపు వెళ్తున్నాడు. భీమారంలోని ఎస్‌వీఎస్ కాలేజీ ప్రాంతంలోకి చేరుకోగానే ఎదురుగా వచ్చిన బైక్ ఢీకొట్టింది. దీంతో ఆటో బోల్తా పడడంతో సాంబయ్య తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్ర వాహనదారుడు గాయపడ్డాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. ఎనుమాముల ఆటో అడ్డా ఆటో కార్మికులు మృతుడికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎండీ సలీం, త్రికొవేరి వేణు, ప్రసాద్, యనమాల కృష్ణమూర్తి, అఫ్జల్, శ్యామ్, జావీద్, నగేశ్, సలీం, శ్రీధర్, యాకూబ్ అమీర్, రవి, వీరేందర్, రాజేశ్‌ఖన్నా పాల్గొన్నారు.

భద్రతా మాసోత్సవాలను జయప్రదం చేయాలి

సీనియర్ ఎంవీఐ జయపాల్‌రెడ్డి

ఫెక్సీలు, పోస్టర్లు ఆవిష్కరిస్తున్న